# కార్మికులకు అండగా ఉండాలి



మాట్లాడుతున్న టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ మాదాసు రామ్మూర్తి

- టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ మాదాసు రామ్మూర్తి

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 31 : సింగరేణి బొగ్గు కార్మికులకు కార్యకర్తలు అండగా ఉండి, సమస్యలపై నిరంతరం పోరాడాలని టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ మాదాసు రామ్మూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్జీ–2 ఏరియాలోని వకీలుపల్లి గనిలో నూతన పిట్ కమిటీని ఎంపిక చేసి మాట్లాడారు. కార్మిక సమస్యలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉన్న ఏకైక కార్మిక సంఘం టీబీజీకేఎస్సేనని తెలిపారు. జాతీయ సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను కారుణ్య నియామక రూపంలో అమలు చేయించి వెలుగులు నింపామన్నారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో 16వేల మందికి నేరుగా వారసత్వం ద్వారా మరో 4వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు కల్పించామని గుర్తు చేశారు. గెలిచిన సంఘాలు చేస్తున్న అన్యాయాలను ఎప్పటికప్పుడు కార్మికులకు వివరిస్తూ, సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. డివిజన్ ఉపాధ్యక్షుడు ఆయిలి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సలహాదారులు ఆవుల రాములు, సిరిసెట్టి రాములు, రాజారాం, బిక్షపతి, పిట్ సెక్రటరీగా వెంకటేశం, కార్యవర్గ సభ్యులుగా శ్రావణ్, రాజు, గంగాధర్, మనోజ్, గౌరి శంకర్, ప్రశాంత్, అజయ్, సుజిత్ రెడ్డి, ఇతర సభ్యులను ప్రకటించారు.

# వీడియో కాన్ఫరెన్స్‌లో సింగరేణి సీఎండీ సమీక్ష



వీసీలో పాల్గొన్న సింగరేణి అధికారులు

గోదావరిఖని, జనవరి 31: సింగరేణి సీఎండీ బలరాం నాయక్ సలహాదారు(ఫారెస్ట్రీ) పర్‌గైన్‌తో కలిసి శుక్రవారం సింగరేణి రీజియన్ జీఎంలు, ఆయా విభాగాల జీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్ష సమావేశం చెపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంతో అనుసందానం కలిగిన అటవీ భూముల మళ్లింపులు, పర్యావరణ క్లియరెన్స్‌కు సంబంధించిన పనులపై సీఎండీ చర్చించారు. ఈ మేరకు ఆర్జీ–1 జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌ను ఎస్‌ఓటు జీఎం గోపాల్‌సింగ్, ఎన్విరాన్‌మెంట్ డీజీఎం ఆంజనేయప్రసాద్, డీజీఎం ఎస్టేట్ కుమారస్వామి, డీజీఎం ఫారెస్ట్ కర్ణ, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి ఉన్నారు.

**PUBLIC NOTICE**

My client by name **PULLAKOLLA NAGARAJU,** S/o. Mallaigh, Age: 39 years, Occ: Govt. Employee, R/o. H. No. 51-31, Deepak Nagar. Mancherial, Mdl: Mancherial, Dist.: Mancherial, he has lost his land original registered link Document No. 2533/2007, Dt. 22-06-2007, which were registered before SRO Sultanabad, while he was travelling from Mandamari to Somagudem on 28-01-2025, he tried to trace out the same but in vain. If any one finds the above said document, they shall have handover the same to me. He approaches Telangana Grameena Bank, Seetharampally Branch for obtaining loan and also anyone is having any objections about the property covered under Register Gift Deed inform to the below address within one week from the date of publication otherwise the Bank will proceed further.

**SCHEDULE OF PROPERTY**

RCC house bearing No. 4-52/1(PTIN No: 320109400436), in house plot an extent of 968.00 Sq. Yds equivalent to 809.66 Sq. Meters, situated in Sy. No. 331 (As per Nala Sy. No. 331/F/1/1/1/1/2 & 331/F/1/1/1/1/2/1) of Kothur Shivar, Within the limits of Kothur Gram Panchayath, Md: Darmaram. Dist. Peddapally.

**BOUNDARIES:** East : Land of Pullakolla Malialah. West: R & B Road Leads to Julapaly. North: Cart Way, South: House of Naruvatla Yoganandam & Land of Neruvatla Vinay Kumar.

Yours sincerely

Sd/- **N.Kamala Manohar Rao,** Advocate
4-197, Near LIC Office, Mancherial.

నమస్తే తెలంగాణ CLASSIFIED

**వాస్తు చూడబడును**

★వాస్తు చూడటం, ఇంటి మోడల్ ప్లానులు తీయడం, భూమి కొలతలు తీయడం,ఆటోక్యాడ్‌లో డ్రాయింగ్ చేయడం నేర్పబడును, వాస్తు చూడబడును. సంప్ర|| M. రాజేష్, సెల్ : 9502438614
NTK-337604

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

# కోడ్ పట్టని కాంగ్రెస్.. పట్టించుకోని అధికారులు



రామగిరిలో కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు

పెద్దపల్లి, జనవరి 31(నమస్తే తెలంగాణ): రాష్ట్రమంతా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి 36 గంటలు అవుతున్నా జిల్లాలో మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పట్టించుకోవడం లేదు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గురువారం ఎలిగేడు, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ ఫ్లెక్సీలు దర్శనమిస్తూనే ఉన్నాయి. జిల్లాలోని అధికారులు ఇంకా నిద్ర వీడడం లేదు. కోడ్ అమలులో ఉన్న అధికార పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలు తొలగించకుండా వేడుక చూస్తున్నారు. దీంతో ఎన్నికల కోడ్ జిల్లాలో కాంగ్రెస్ నాయకులకు వర్తించ దా..?అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటికే అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో పనిచేస్తు న్న అధికారులు, ఎన్నికల కోడ్‌ను సైతం విస్మరిస్తున్నా ఉన్నతాధికారులకు పట్టదా? అనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



రామగిరి లో కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు

# బాధిత కుటుంబాలకు కొప్పుల పరామర్శ



నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మారం,జనవరి31: మండలంలోని పలు బాధిత కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం పరామర్శించారు. ధర్మారానికి చెందిన జిడ్గిగె కిషన్, సంపంగి జంపయ్య, సుతారి రామన్న, కొత్తూరు లో నెరువట్ల సంజయ్ ఇటీవల మరణించగా, బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న మాజీ సర్పంచ్ మద్దెల నర్సయ్య, హార్ట్‌లో స్టెంట్ వేయించుకున్న మాజీ సర్పంచ్ తాళ్ల మల్లేశం గౌడ్‌ను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన వెంట నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, నాయకులు పూస్కూరు జితేందర్ రావు, పూస్కూరు రామారావు, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, మిట్ట తిరుపతి,తుమ్మల రాంబాబు,ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు,నార ప్రేమ్ సాగర్,ఎండీ రఫీ ఉన్నారు.

## మహా కుంభమేళాకు ప్రత్యేక రైళ్లు

పెద్దపల్లి, జనవరి31: మహా కుంభమేళాకు భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా అదనంగా 6 ప్రత్యేక రైళ్లను నడపుతున్నట్లు దక్షణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. ఈనెల 14న బీదర్ –దానాపూర్, 16న దానాపూర్ –చర్లపల్లి, 18, 22న చర్లపల్లి–దానాపూర్, 20, 24న దానాపూర్ – చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. ఈ ప్రత్యేక రైళ్లకు జమ్మికుంట, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్లలో హాల్టింగ్ కల్పించారు.

## భార్య హత్య కేసులో భర్తకు జీవితఖైదు

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 31: భార్యను కడతేర్చిన భర్తకు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ శ్రీనివాసరావు శుక్రవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథ నం ప్రకారం ముత్తారం మండలం ఖ మ్మం పల్లి చెందిన కన్నం స్వరూపకు 22 ఏళ్ల క్రితం జూలపల్లికి చెందిన కోల తిరుపతితో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్ల లు ఉన్నారు. తిరుపతి నిత్యం స్వరూపను వేధిస్తూ కొట్టేవాడు. 2020 నవంబర్ 6న ఇంట్లో ఎవరూ లేని సమయంలో తిరుపతి తన భార్య స్వరూపను దిండుతో శ్వా స ఆడకుండా చేసి హతమార్చాడు. మృతురాలి సోదరుడు కన్నం రాజేందర్ ఫిర్యాదు మేరకు అప్పటి కమాన్‌పూర్ ఎస్ఐ శ్యామ్‌పటేల్ కేసునమోదు చేసి, విచారణ చేపట్టారు. అప్పటి గోదావరిఖని టూటౌన్ సీఐ కే లక్ష్మీనారాయణ గోదావరిఖని కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అనంతరం గోదావరిఖని అదనపు జిల్లా న్యాయస్థానంలో ఈ కేసు విచారణ జరు గగా ప్రాసిక్యూషన్ తరపున కమాన్‌పూర్ కోర్టు కానిస్టేబుల్ అశోక్, కోర్టు లైజన్ ఆఫీసర్ కొత్తకొండ శంకర్, టూటౌన్ ప్రస్తుత సీఐ కే ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో 16 మంది సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ జ్యోతిరెడ్డి నేరం రుజువు చేయడంతో న్యాయమూర్తి నింది తుడికి జీవితఖైదుతో పాటు రూ. వెయ్యి జరిమానా విధించారు. నిందితుడికి శిక్ష విధించడంలో కృషి చేసిన పోలీసులను రామగుండం సీపీ శ్రీనివాస్, ఏసీపీ మడత రమేశ్ అభినందించారు.

## రైలు ఢీకొని ఒకరి మృతి

ఓదెల, జనవరి31: ఓదెల రైల్వే స్టేషన్ లో రప్తిసాగర్ ఎక్స్‌ప్రెస్ రైలు వచ్చే సమయంలో ప్లాట్‌ఫారం నుంచి దిగి పట్టాలు దాటేందుకు యత్నించిగా, ట్రైన్ ఢీకొని బీహార్‌కు చెందిన వ్యక్తి శుక్రవారం మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం డౌన్ లైన్‌లో ఖాజీపేట వైపునకు గోరఖ్‌పూర్ నుంచి తిరువనంతపురం వెళ్లే రప్తీసాగర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని బిహార్‌కు చెందిన సంతోష్ మహతో చనిపోయాడు. మృతి చెందాడు. ఈ ఘటనలో అతని దేహం రెండు ముక్కలైంది. మృతుని వద్ద ఉన్న ఆధారాలను బట్టి బిహార్‌కు చెందిన సంతోష్ మహతో గా (50) గుర్తించారు. ఈ మేరకు స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు.

## ఆర్థికసాయం

జూలపల్లి, జనవరి 31 : జూలపల్లిలో నిరుపేద కుటుంబానికి చెందిన చింతమల్ల శ్యామ్ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం పరామర్శించి ఓదార్చారు. 'నేనున్నా' స్వచ్ఛంద సేవా సంస్థ తరపున రూ. 5 వేలు తన వంతుగా అందజేశారు. ఇక్కడ ఏఎంసీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్, నాయకులు పొలవేని సతీశ్, మెండె మల్లేశం, మేర శ్రీనివాస్, వంగపెల్లి వెంకటరమణ, అంకూస్, చింతమల్ల వీరయ్య, పాటకుల మహేశ్ ఉన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు

- రామగుండం సీపీ శ్రీనివాస్



పెద్దపల్లి టౌన్ : ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి స్వప్నారాణి

పెద్దపల్లి టౌన్, జనవరి31: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని రామగుండం సీపీ శ్రీనివాస్ పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా పట్టణంలోని నందన గార్డెన్‌లో శుక్రవారం విద్యార్థులు, డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద అవగాహన ర్యాలీని జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి స్వప్నారాణి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నందన గార్డెన్‌లో నిర్వహించిన సదస్సులో సీపీ శ్రీనివాస్ మాట్లాడారు. మంచిర్యాల–పెద్దపల్లి జిల్లాల్లో ట్రాఫిక్ నిబంధనలు పాటించని కారణంగా ఏడాదిలో దాదాపు రూ. కోటి వరకు ఫైన్లు చెల్లించారని చెప్పారు. దీని ద్వారా వాహనదారులు ఆర్థికంగా నష్టపోవడం తప్ప మరొకటిలేదన్నారు. ఇక నుంచి నిబంధనలు విస్మరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు మీదనే ట్రాఫిక్ డ్యూటీ చేయిస్తామని, వాహనాలు కూడా సీజ్ చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు ద్విచక్రవాహనాలు ఇవ్వొద్దన్నారు. ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు చేయించారు. జర్నలిస్టులకు హెల్మెట్లు అందజేశారు. ఇక్కడ పెద్దపల్లి ఆర్టీవో రంగరావు, డీసీపీ డాక్టర్ చేతన, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, ట్రాఫిక్ సీఐ బర్ల అనిల్‌కుమార్, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లక్ష్మణరావు, ఆటో డ్రైవర్లు, వివిధ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

**రోడ్డుభద్రతపై అవగాహన ర్యాలీ**

జ్యోతినగర్, జనవరి 31: రామగుండం మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కే సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో వంద ద్విచక్ర వాహనాలతో రోడ్డు భద్రతపై అవగాహన బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవీఐ సంతోష్ రెడ్డి మాట్లాడారు. మద్యం తాగి వాహనాలు నడుపవద్దని, తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలన్నారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న వాహనదారులతో రోడ్డు ప్రతిజ్ఞ చేయించారు. ద్విచక్ర వాహనదారులు, కారు షోరూం మేనేజర్లు, సిబ్బంది ఉన్నారు.

**డిపోలో అవగాహన**

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 31: గోదావరిఖని ఆర్టీసీ డిపోలో ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు, డిపో మేనేజర్ నాగభూషణం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆర్టీసీలో ఉత్తమ డ్రైవర్లను అభినందించారు. ఇక్కడ రామగుండం ఎంవీఐ సంతోష్ రెడ్డి ఉన్నారు.

**భద్రత మాసంలోనే ప్రమాదాలు**

రోడ్డు భద్రత మాసంలోనే గోదావరిఖనిలో రెండు రోడ్డు ప్రమాదాలు చోటు చసుకోవడం శోచనీయం. ఈ నెల 13న జీడీకే–11 ఇంక్లైన్ గని కార్మికుడు సతీశ్ తన కుటుంబ సభ్యులతో హైదరాబాద్‌కు వెళ్లి కారులో తిరిగివస్తుండగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో రోడ్డుపై ఎలాంటి అనుమతులు లేకుండా పార్కింగ్ చేసి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సతీశ్‌తో పాటు 11నెలల అతని కుమారుడు మృతిచెందాడు. ఈ ఘటన మరువకముందే ఈ నెల 19న ఇదే ప్రాంతంలో వంకబెండు చౌరస్తా వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురుపడి ఢీకొన్న ఘటనలో రాజమౌళి, తేజస్వినితో పాటు మరో వాహనదారుడికి గాయాలయ్యాయి. రెండు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా, ఐదుగురు గాయపడ్డారు. రోడ్డు భద్రత మాసంలో భద్రత చర్యలు కానరాకుండా పోతున్నాయి. పట్టణ ప్రధానచౌరస్తా నుంచి ఆర్టీసీ బస్టాండ్ దారిలో రోడ్డుకు ఇరువైపుల వివిధ రకాల తినుబండరాల దుకాణాల ఏర్పాటుతో కొనుగోలు దారులతో రోడ్డు కిటకిటలాడడంతో రోడ్డు ప్రమాదాలు పొంచి ఉండడంతో ప్రయాణికులు భయందోళన చెందుతున్నారు.

## ఇంటర్ ఫస్టియర్ ఇంగ్లిష్ ప్రాక్టికల్ పరీక్ష

పెద్దపల్లి కమాన్, జనవరి 31 : జిల్లాలోని ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు ఇంగ్లిష్ ప్రాక్టికల్ పరీక్ష ఆయ కళాశాలల్లో శుక్రవారం నిర్వహించినట్లు ఇంటర్మీడియేట్ జిల్లా నోడల్ అధికారి కల్పన తెలిపారు. మొత్తంగా 4,931 మందికి గాను 4,730 మంది పరీక్షకు హాజరైనట్లు పేర్కొన్నారు. విద్యార్థుల హాజరు 95 శాతం నమోదు అయ్యింది. 20 మార్కుల ప్రయోగ పరీక్షను ఐదు మార్కుల చొప్పున నాలుగు దశల్లో నిర్వహిస్తున్నారు. ఇప్పటికే మూడు మూడు దశల్లో పరీక్ష నిర్వహించగా, శుక్రవారం నాలుగో దశ 'లిజినింగ్ కంప్రెహెన్సివ్' పరీక్ష జరిగినట్లు నోడల్ అధికారి తెలిపారు.

## లింగ నిర్ధారణ చట్టాలపై అవగాహన

జూలపల్లి, జనవరి 31 : జూలపల్లిలోని సర్కారు దవాఖానలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడారు. ఆడపిల్లల సంరక్షణ, లింగ నిర్ధారణ, అస్పృశ్యత, భేటీ బచావో.. భేటీ పడావో, బాలికలు, మహిళల హక్కులు, అంగన్‌వాడీ, సఖీ సేవలు, బాల్య వివాహాలు, అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి, సీహెచ్‌వో కలీమొద్దీన్, హెల్త్ సూపర్ వైజర్ వసంత, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై ఆరోపణలు సరికాదు

పెద్దపల్లి టౌన్, జనవరి31: పట్టణంలోని తెనుగువాడకు చెందిన పెద్దమ్మతల్ల గుడి నిర్మాణ దాత పేర్లు తొలగింపునకు, నాకు ఎలాంటి సంబంధంలేదని మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దాతల పేర్లు తొలగింపులో ఎమ్మెల్యే అనుచరులని, ఎమ్మెల్యే అండదండలతోనే దాడి జరిగిందని చేస్తున్న ఆరోపణలను ఖండించారు. ఇక్కడ ముదిరాజ్ కులస్తులు భూతగడ్డ శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, గణేశ్, భీమరాజు, సతీశ్, శంకర్, సంతోశ్, కొమురయ్య, పాల్గొన్నారు. ఎమ్మెల్యే విజయరమణారావుపైన అసత్య ఆరోపనలు చేసిన కొలిపాక శ్రీనివాస్, కొలిపాక కృష్ణ, మెట్రో యూ ట్యూబ్ చానెల్ నిర్వాకులపైన చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ముత్యాల నరేశ్ ఎస్ఐ లక్ష్మణరావుకు పిర్యాదు చేశాడు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరిట కాంగ్రెస్ నాయకుల అక్రమ వసూళ్లు



నందిమేడారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్

- ఏడాది పాలనలో అభివృద్ధి శూన్యం
- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్

ధర్మారం,జనవరి31: నంది మేడారంలో ఇందిరమ్మ ఇండ్ల పేరిట కాంగ్రెస్ నాయకుల అక్రమ వసూళ్లకు పాల్పడుతూ అవినీతికి తెర లేపారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్ ఆరోపించారు. శుక్రవారం నంది మేడారం లో పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో తాము ఎలాంటి అవినీతికి పాల్పడలేదని ప్రకటించిన కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. నందిమేడారం గ్రామానికి చెందిన లబ్ధిదారుడి నుంచి కాంగ్రెస్ నాయకుడు రూ.3 వేలు వసూలు చేసినట్లు తమ వద్ద ఆధారం ఉందన్నారు. అవినీతిని నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో కొప్పుల ఈశ్వర్ హయాంలో నంది మేడారం సమ గంగా అభివృద్ధి చెందిందని వివరించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఇక్కడి పీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేయడంతో ఇప్పుడు 30 పడకల దవాఖాన భవనం నిర్మాణమైందని, దానిని ప్రారంభించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. నంది రిజర్వాయర్ నిర్మాణ సమయంలో చెరువు కింది సాగు భూములకు క్రాప్ హాలిడే ద్వారా రైతులకు పరిహారం,గ్రామంలో సీసీ రోడ్ల అభివృద్ధిలో ఈశ్వర్ చేసిన కృషి ప్రజలకు తెలుసునని అన్నారు. యేడాది పాలనలో విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వం నుంచి తెచ్చిన నిధులతో చేసిన అభివృద్ధి ఏమిటో కాంగ్రెస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పత్తిపాక సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకటరెడ్డి, మేడారం ప్యాక్స్ వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లయ్య, పార్టీ సీనియర్ నేత పూస్కూరు జితేందర్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మిట్ట తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు రాచూరి రాజ్ కుమార్, బొడ్డు రాములు, నాయకులు పాల్గొన్నారు

## విద్యుత్ ప్లాంటు పనులు ప్రారంభించండి

గోదావరిఖని, జనవరి 31: రామగుండం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న 800మెగావాట్ల విద్యుత్ ప్లాంటు పనులను ప్రారంభించాలని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం నివాసంలో కలిసిన ఎమ్మెల్యే ప్లాంటు నిర్మాణానికి సంబంధించిన పనులను త్వరగా ప్రారంభించాలని విన్నవించారు. రామగుండం అభివృద్ధికి నిధుల మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పెండింగ్ అభివృద్ధి పనులపై సీఎంతో చర్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రామగుండం అభివృద్ధిపై సీఎం సానుకూలంగా స్పందించి అండగా ఉంటానని హామి ఇచ్చారని వివరించారు.

## బూడిద లారీలపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి, జనవరి31: ఓవర్ లోడ్‌తో వెళ్తున్న బూడిద లారీలపై రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పట్టణాధ్యాక్షుడు ఉప్పు రాజ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఎన్టీపీసీ నుంచి బూడిదను లారీలో పరిమితికి మించి లోడ్ చేసి వెళ్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఓవర్ లోడ్‌తో లారీలు వేగంగా వెళ్తుండడంతో బూడిద వెనకాల వెదజల్లి వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. రవాణా శాఖ, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## విద్యా ప్రమాణాలు పెంచాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



రిటైర్డ్ టీచర్‌ను సన్మానిస్తున్న కలెక్టర్, అధికారులు

పెద్దపల్లి, జనవరి31: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. కలెక్టరేట్‌లో 36 కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ,14 మండలాల ఎంఈవోలు, పెద్దపల్లి, ఓదెల మండలం ప్రాథమిక, ప్రాథమికోన్నత హెచ్‌ఎంలతో ఎఫ్ఎల్ఎన్, మిడ్ లైన్ టెస్ట్ ఫలితాలపై కలెక్టర్ సమావేశమయ్యారు. పాఠశాలల్లో గుణాత్మక విద్య మెరుగుపరచడానికి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ కీలకమని, వారికి సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తెలుగు, ఇంగ్లిష్‌లో రాసి, చదివే సామర్థ్యాలను పెంచాలని, గణితంలో కనీస సామర్థ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఇందుర్తి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు జెట్టి రాధ రిటైర్మెంట్ పొందగా, కలెక్టర్ సన్మానిచారు. సమావేశంలో డీఈవో డీ మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పీఎం షేక్, అధికారులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ పోలీస్ అధికారులకు సన్మానం



రిటైర్డ్ పోలీస్ అధికారులను సన్మానిస్తున్న సీపీ శ్రీనివాస్

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 31: పోలీసు శాఖలో సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహించి శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులు ఏఆర్ ఏసీపీ సుందర్‌రావు, ఎస్ఐ శారదను రామగుండం సీపీ శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ మేరకు కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో సీపీ వారిని సత్కరించి మాట్లాడారు. పోలీసు శాఖలో వారు చేసిన సేవలను కొనియాడారు. శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖసంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అదనపు డీసీపీ అడ్మిన్ సీ రాజు, గోదావరిఖని ఏసీపీ రమేశ్, ఏవో శ్రీనివాస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు వామనమూర్తి, సంపత్, ఆర్ఎస్ఐ లు ప్రవీణ్‌కుమార్, సరిత, రామగుండం కమిషనరేట్ పోలీసుఅధికారుల సంఘం అధ్యక్షుడు బీ పోచలింగం, స్వామి ఉన్నారు.

## డిప్యూటీ కమిషనర్‌గా వెంకటస్వామి

కోల్‌సిటీ, జనవరి 31: రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్‌గా నాయిని వెంకటస్వామి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. డోర్నకల్ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న వెంకటస్వామిని రామగుండం కార్పొరేషన్‌కు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## మున్సిపల్ కమిషనర్ బాధ్యతల స్వీకరణ

సుల్తానాబాద్, జనవరి 31 : సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా మహ్మద్ నియాజ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కొంతకాలంగా సుల్తానాబాద్ కమిషనర్ స్థానం ఖాళీగా ఉండగా, పెద్దపల్లి కమిషనర్ వెంకటేశ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న నియాజ్‌ను సుల్తానాబాద్ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నూతన కమిషనర్‌కు మున్సిపల్ మేనేజర్ అలీతో పాటు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు దరఖాస్తు

పెద్దపల్లి, జనవరి31: బంజరు భూములు, వ్యవసాయానికి అనుకూలంగా లేని భూముల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కోసం అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి సర్కిల్ ఎస్ఈ కంకటి మాధవరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సౌర విద్యుత్ ఉత్పత్తి చేసి ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. రైతులు, వ్యవసాయ ఉత్పత్తి సంఘాలు, రైతు సమూహాలు, నీటి వినియోగదారుల సంఘాలు, సహకార సంఘాలు, స్వయం సహాయక బృందాలు, పంచాయతీలు, మండల సమాఖ్యలు, డెవలపర్స్ తమ సొంత భూమిలో లేదా, లీజు భూముల్లో సైతం సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చని వివరించారు. 500కిలో వాట్ నుంచి 2 మెగావాట్ల వరకు ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవచ్చని వెల్లడించారు. మెగావాట్ సౌర విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు 3.5 నుంచి 4 ఎకరాల భూమి అవసరం ఉంటుందని తెలిపారు. టీజీ ఎన్పీడీసీఎల్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (టీజీఈఆర్సీ) నిర్ణయించిన టారిఫ్ ప్రకారం ఉత్పత్తి చేసిన విద్యుత్తును కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలు, దరఖాస్తుకు www.tgredco.telangana.gov.in వెబ్ సైట్ లో లాగిన్ కావాలని కోరారు. ఆసక్తి గల వారు ఈనెల 22లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. టీజీ రెడ్కో డీజీఎం 6304903933, జీఎం 90005 50974లలో సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని వివరించారు.

## హోటళ్లలో అధికారుల తనిఖీలు

కోల్‌సిటీ, జనవరి 31: నగరంలోని పలు హోటళ్లలో అధికారులు శుక్రవారం రాత్రి తనిఖీలు చేపట్టారు. స్థానిక ఐబీ కాలనీలోని శ్రీ వైష్ణవి ఫ్యామిలీ రెస్టారెంట్‌లో తనిఖీలు చేయగా నాణ్యతా ప్రమాణాలు పాటించని అపరిశుభ్ర ఆహార పదార్థాలు గుర్తించి రూ.10వేల జరిమానా విధించారు.ఈ తనిఖీలో నగర పాలక సంస్థ హెల్త్ అసిస్టెంట్ కిరణ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజజినీర్ మధుకర్, సిబ్బంది శ్రీకాంత్, శ్రావణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## కనీస వేతనాలు చెల్లించాలి

జ్యోతినగర్, జనవరి 31: ఎన్టీపీసీ ప్లాంటు, టౌన్‌షిప్ ఏరియాలో గ్రాస్ కటింగ్, సివిల్ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జీవో ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని కాంట్రాక్ట్ కార్మికుల సంఘం(ఐఎఫ్‌టీయూ) జిల్లా ప్రధానకార్యదర్శి చిలుక శంకర్, ఎన్టీపీసీ బ్రాంచీ కార్యదర్శి బీ బుచ్చయ్య ఎన్టీపీసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. కొన్నేళ్లుగా కార్మికులకు కాంట్రాక్టర్లు జీవో ప్రకారం వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ కల్పించడం లేదని పేర్కొన్నారు. కొత్తగా టెండర్ వేసే కాంట్రాక్టర్లు ఈ టెండర్ కోట్ చేసి తీసుకోవాలని వారు కోరారు.

## పెనాల్టీ రద్దు చేయాలి

రామగిరి నవంబర్ 31 : సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులపై వేస్తున్న పెనాల్టీని రద్దు చేయాలనీ, సీఎంపీఎఫ్ చీటీలు అందించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆర్జీ – 3 జీఎం ఆఫీస్ ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం జీఎంకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకన్న, ప్రధాన కార్యదర్శి బీ. అశోక్, నాయకులు రమేశ్, నర్సయ్య, మెండయ్య, లింగయ్య, శ్యామల కనుకలక్ష్మి, ఓదెలు, లక్ష్మి, ఎన్ సత్తి, మోహన్ పాల్గొన్నారు.